**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది : 15.10.2017.**

# హెల్మట్ లేకపోవడం వలన రోడ్డు ప్రమాదంలో తలకు గాయమై ప్రాణాలు కోల్పోయిన వాహన చోదకుడు

ప్రపంచంలో ఏదో ఒక ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను విశ్లేషిస్తే అధికంగా తలకు గాయమై మృతి చెందే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సురక్షిత మరియు ప్రమాద రహిత ప్రయాణం అదే విధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నగర పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతోంది.

ఈ క్రమంలో ది.14.10.2017న రాత్రి 8 గంటల సమయంలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి కేరళా హోటల్ సమీపంలో విజయవాడ నుండి ఇబ్రహీంపట్నం వైపు కుటుంబంతో ప్రయాణిస్తున్న ఒక మోటారు సైకిల్‌ను అదే రోడ్డులో వస్తున్న లారీ ఢీకొని ప్రమాదానికి గురవడం జరిగింది. ప్రమాదంలో మోటారు సైకిల్‌ను నడుపుతున్న 38 సం॥ల కిషోర్ కుమార్ తలకు బలమైన గాయం తగలడం వలన అక్కడికక్కడే మృతి చెందగా, మోటారు సైకిల్ వెనుక సీట్లో కూర్చున తన సతీమణి శ్రీమతి సుజాత (34) మరియు కుమార్తె సునందన (5) గాయాలతో బటయపడ్డారు.

ఈ సందర్భంగా విజయవాడ డిసిపి శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు మాట్లాడుతూ... హెల్మెట్ ధరించి ఉంటే ప్రమాదంలో కుటుంబ యజమాని విలువైన ప్రాణాపాయం నుండి బయటపడే వారని డిసిపి గారు విచారం వ్యక్తం చేశారు.

గత కొద్ది రోజులుగా హెల్మెట్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లు ప్రజల రక్షణ కోసమేనని, హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలి అని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరుగుతందన్నారు. హెల్మెట్‌ను ధరించుట వలన రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన వాహనచోదకులు వారి గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని డిసిపి శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు సూచించారు.

-- xx --